# కండలేరులో 53.436 టీయంసీల నీటిమట్టం

**కండలేరుడ్యాం(రాపూరు), అక్టోబరు 30 ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయంలో శనివారం ఉదయానికి 53.436 టీయంసీల నీటిమట్టం నమొదు అయినట్లు కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. ఇందులో సోమశిల కండలేరు వరద కాలువ ద్వారా జలాశయంలోకి 1130 క్యూసెక్కులు, వరదనీటి రూపేణా 800 క్యూసెక్కులు చోప్పున మొత్తం 1930 క్యూసెక్కులనీరు ఇన్‌ఫ్లోగా వుండగా జలాశయం నుండి లోలెవల్ స్లూయిస్ నుండి 177క్యూసెక్కులు, హైలెవల్ కెనాల్ నుండి 200 క్యూసెక్కుల నీరు,హెడ్ రెగ్యులేటర్ నుండి సత్యసాయి గంగ కాలువలోకి 1700క్యూసెక్కుల నీరు, పిన్నేరు వాగుకు 150 క్యూసెక్కులు, 1 వ బ్రాంచి కెనాల్‌కు 25 క్యూసెక్కుల చోప్పున మొత్తం 2252 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు తెలిపారు.



శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## ప్రజలందరి సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం



**వింజమూరు,అక్టోబర్30,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రజలందరి సంక్షేమం, అభివృద్ధే వైఎస్ఆర్‌సిపి లక్ష్యమని ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని గుండెమడకల , చవటపాళెం, ఎస్సీకాలనీ, బిసికాలనీలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి హాజరయ్యారు. ముందుగా గ్రామంలోని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తన మూడేళ్ళ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించాలనే సంకల్పంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని రూపొందించారన్నారు . ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిని సందర్శించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అన్న సమాచారాన్ని సేకరించి అర్హులైన వారికి న్యాయం చేసేందుకు స్వయంగా రాష్ట్రం మొత్తం ఎమ్మెల్యేలు గడపగడపకు తిరుగుతున్నారన్నారు. ఈకార్యక్రమం ద్వారా జరిగిన అభివృద్ధిని వివరించడం, చేపట్టాల్సిన అభివృద్ధి, సంక్షేమం తెలుసుకోవడం జరుగుతుందన్నారు . మెట్టప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో వెలుగొండ ప్రాజెక్ట్‌కు శంఖుస్థాపన చేశారని, నేడు ఆయన తనయుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో వెలుగొండప్రాజెక్ట్ పూర్తికానుందన్నారు. అప్పుడే ఉదయగిరి నియోజకవర్గం సస్యశ్యామలమవుతందన్నారు. నియోజకవర్గాన్ని పట్టణ ప్రాంతంగా తీర్చిదిద్దేందుకు తాను శాయశక్తులా కృషి చేస్తున్నానని, వచ్చే ఎన్నికల్లో కూడా తనకు ప్రజలందరూ సంపూర్ణ మద్ధతు అందించి ఆశీర్వదించాలని కోరారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ సి.హెచ్. రవీంద్రబాబు, ఎంపిడిఒ స్వరూపరాణి, ఎంఇఒ మాలకొండలరావ్, పిఆర్ ఎఇ తిరుమలయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ కె.వరప్రసాద్, ట్రాన్స్‌కో ఎఇ శ్రీనివాసులు, కలిగిరి సిఐ సాంబశివరావ్, ఎస్ఐ జంపాని కుమార్, కలిగిరి ఎస్ఐ సూర్యప్రకాష్, ఎంపిటిసి సభ్యులు ఉంటా రత్నమ్మ, యాకసిరి భవాని, వైకాపా నాయకులు మద్దూరు లక్ష్మీప్రసాద్‌రెడ్డి, చిన్నికృష్ణారెడ్డి, నీలం సంజీవరెడ్డి, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, దాట్ల విజయభాస్కర్‌రెడ్డి, చీమల హజరత్‌రెడ్డి, బలరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డా కొండయ్య, సోషల్ మీడియా కన్వీనర్ లెక్కల సుధాకర్‌రెడ్డి, నాయకులు బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, పల్లా మధు, ఎనిమిరెడ్డి కొండలరావ్, ఉదయగిరి సోషల్‌మీడియా కోకన్వీనర్ అంకినపల్లి నర్శింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అభివృద్ధికి కృషి



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 30 ప్రభాతవార్త** నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తానని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, ఫుడ్‌ప్రాసెసింగ్‌శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని కస్తూరిదేవిగార్డెన్‌లో నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం-అభినందన సభకు మంత్రి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాకాణి మాట్లాడుతూ నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తానన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి తీసుకున్న అసాధారణ నిర్ణయంతో సాధారణ కార్యకర్తలకు సైతం ఉన్నత పదవులు లభిస్తున్నాయన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల అభివృద్ధే ధ్యేయంగా సమాన అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అలాగే పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు వుంటుందని చెప్పడానికి నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ నియామకమే నిదర్శనమన్నారు. పార్టీజెండా మోసిన ప్రతి ఒక్కరికీ తామంతా అండగా వుంటామన్న కాకాణి గోవర్ధన్‌రెడ్డి తనతో కలిసి అడుగులు వేసిన ప్రతికార్యకర్త..నాయకులకు గౌర వించుకోవాల్సిన ఎంతైనా వుందన్నారు. ఆ లక్ష్యంతో పనిచేసే శాసనసభ్యులలో ప్రధానంగా నెల్లూరురూరల్ ఎమ్మెల్యే నిలుస్తారన్నారు.

**నమ్మిన కార్యకర్త కోసం పోరాడుతా...రూరల్ ఎమ్మెల్యే**

కార్యక్రమంలో పాల్గొన్న నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ నన్ను నమ్మి నా వెంట ప్రయాణించే ప్రతి కార్యకర్త..నాయకుల అభివృద్ధి కోసం వారి సంక్షేమం కోసం రాజకీయపోరా టాన్ని కొనసాగిస్తానన్నారు. రాజకీయాలలో తన కోసం పార్టీ జెండా మోపిన ..తన కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఎప్పుడూ తనవద్ద స్ధానం వుంటుందన్న ఆయన కార్యకర్తల కళ్ళల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తాను పనిచే స్తున్నానన్నారు. బీసీలకు నెల్లూరు మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పదవి లభించడం చాలా సంతోషంగా వుందన్నారు. ఈ సందర్భంగా నెల్లూరు వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్‌గా ఎంపికైన కూకటి హరిబాబుయాదవ్, వైస్‌చైర్మన్ గుండాల మధుసూధన్‌రెడ్డి, సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం మంత్రి, ఎమ్మెల్యేలు వారిని ఘనంగా సత్కరించారు. కాగా ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరి స్రవంతి, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, విజయాడైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# రెవెన్యూ క్రీడలకు క్రీడాకారుల ఎంపిక





**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 30 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ (ఏపిఆర్ఎస్ఏ) ఆధ్వర్యంలో నవంబరు 11, 12, 13 తేదీలలో గుంటూరులోని నాగార్జున యూనివర్శిటీలో జరిగే రెవెన్యూ క్రీడలకు సంబంధించి క్రీడాకారుల ఎంపిక ఆదివారం నెల్లూరులోని ఏసిస్టేడియంలో జరిగింది. ఇందులో భాగంగా ఉమ్మడి నెల్లూరుజిల్లా (నాయుడుపేట, గూడూరు, నెల్లూరు, కావలి, ఆత్మకూరు రెవెన్యూ డివిజ న్ల) లోని రెవెన్యూశాఖలోని ఉద్యోగులను రాష్ట్రస్దాయి పోటీలలో పాల్గొనేందుకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటనారాయణమ్మ, నెల్లూరు ఆర్‌డిఓ మలోలా లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జేసీ రెవెన్యూ ఉద్యోగుల వాలీబాల్ క్రీడలను లాంఛనంగా ప్రారంభించారు. కాగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపిఆర్ఎస్ఏ జిల్లాశాఖ అధ్యక్షులు అల్లంపాటి పెంచలరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ క్రీడలు రెవెన్యూ ఉద్యోగుల మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతగానో ఉపయో గపడ్తాయని..అన్ని జిల్లాల రెవెన్యూ ఉద్యోగుల మధ్య సత్సంబంధాలు మెరుగుపరచేందుకు దోహదపడ్తాయన్నారు. జిల్లాకు సంబంధించి రెవెన్యూ క్రీడలకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న కలెక్టర్, జేసీ, డిఆర్వో, ఆర్‌డిఓలకు జిల్లాలోని రెవెన్యూ ఉద్యోగుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# అవాక్కులు,చవాక్కులు మాట్లాడుతున్న అచ్చంనాయుడు

**ఎమ్మేల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి విమర్శ**

ఇందుకూరుపేట అక్టోబర్ 30 ప్రభాతవార్త ఇందుకూరుపేట మండల నర్సాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం ప్రచారంలో కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి మాట్లాడుతు టిడిపి రాష్ట్ర అద్యక్షులు అచ్చంనాయుడు తమ పార్టీకి 160 స్దానాలు వస్తాయంటు పగటి కలలు కంటున్నారని ఎద్దేవ చేశారు. ఆదివారం మండలంలో నరస్సాపురం గ్రామంలోని గడపగడపకు కార్యక్రమంలో ఆయనకు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన మాట్లాడుతు ఇటీవల తిరుపతి హోటల్‌లో కూర్చుని అచ్చంనాయుడు అందర్ని విమర్శించడం పనిగా పెట్టుకున్నారని ఆయన విమర్శించారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు తన తొమి ్మది సంవత్సరాల పాలనలో 6 వందలు వాగా ్దనాలు చేసి ఒక్క వాగ్దానాం నెరవేర్చలేదని విమర్శించారు. అచ్చంనాయుడుకి తెలివి మేకాలులో ఉందని ఎద్దేవ చేశారు.నరస్సాపురం గ్రామంలో ప్రజలు తెలుగు దే శానికి మెజార్టీ ఇచ్చినప్పటికి తమ పాలనలో ము ఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ద్వారా 32 లక్షలు 95 వేలా 785 రూపాయాలు సంక్షేమపధకాల ద్వారా లబ్ధి చేకూరినిట్లు ఆయన తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వానికి ప్రజలు విశేష ఆదరణ చూపు తు న్నారని ఆయన స్పష్టం చేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు సైతం తమ పార్టీకి అనుకూలంగా ఉన్నారని ఆయన పేర్కున్నారు.రాష్ట్రం ఆర్ధిక ఇబ్బం దులలో ఉన్నప్పటికి కూడా లక్షా 75వేల కోట్లతో సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు పార్టీలకు అతీ తంగా ప్రజలకు అందించిన ఆదర్శ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని ఆయన కొనియాడారు .డిఎల్‌డిఎ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి,తహసిల్దారు ,ఎంపి డిఒ,పలు శాఖల అధికారులు,వైసిపి నాయకులు పాల్గోన్నారు.



## ఉదయగిరి వైద్యశాలను సందర్శించిన మేకపాటి



ఉదయగిరి అక్టోబర్ 30 ప్రభాతవార్త ఉదయగిరిలోని ప్రభుత్వ వైద్యశాలను ఎమ్మెల్మే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆఖస్మికంగా తనీఖి చేశారు.ఈ సందర్భంగా సిబ్బందికి తగు సూచనలు ఇస్తు సీజనల్ వ్యాదుల పట్ల అ ప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల బాధ్యతతో వ్యవహారించాలని సూచించారు.ఈ సందర్బంగా ఆసుపత్రిలో ఎంత మంది సిబ్బంది ఉన్నారని తెలుసుకున్నారు.వైద్యశాల డాక్టర్ ఠాగూర్‌తో మాట్లాడుతు ఆసుపత్రిలో ఏదైనా ఇబ్బందులు ఉంటే తనదృష్టికి తీసుకొని వస్తే వెంటనే పరిష్కారం చూపే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట సిఐ గిరిబాబు,ఉదయగిరి ఉపసర్పంచ్ ముర్తజా, వైసిపి నాయకులు గడియాల్సి యజ్ఞాని, తదితరులున్నారు.

## భారీ వర్షాలు అప్రమత్తంగా వుండండి

బిట్రగుంట, అక్టోబరు 30 ప్రభాతవార్త ఈశాన్య రుతుపవనాలు, అల్పపీడనం వల్ల ఈ నెల 31వ తేది రాత్రి నుంచి నవంబరు 4వ తేది వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం వుందని తహశీల్దార్ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి తహశీల్దార్ కార్యాలయానికి సమాచారం అందిందని రానున్న భారీ వర్షాల ముప్పును తప్పించుకునే క్రమంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేకాధికారులు, తహశీల్దార్లు, ఎంపిడివోలు, అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా వుండాలని ఆదేశించారన్నారు. ఈ సమాచారాన్ని గ్రామ సచివాలయాల ద్వారా ప్రజలకు అందించి అందర్ని అప్రమత్తం చేయాలని ఆయన ఆదేశించారు.

# మాలకొండ ఆలయంలో గణనీయమార్పులు

## - పరిష్కారించాల్సిన సమస్యలు

**వలేటివారిపాలెం అక్టోబరు 30, ప్రభాతవార్త** మాలకొండ నందలి సుప్రసిద్ధ శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో భక్తుల సౌకర్యార్ధం గణనీయమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి.గతంలో పోల్చితే ఇటీవల కాలంలో కందుకూరు శాసనసభ్యుల మానుగుంట మహీధర్‌రెడ్డి నేతృత్వంలో భక్తుల సౌకర్యార్ధం ఆలయనిర్వ హణలో పెనుమార్పులు చేశారు. ప్రధానంగా సిబ్బందిలో క్రమశిక్షణ,ఆలయ ప్రాంగణంలో భక్తిభావం ఏర్పాటైంది. దైవదర్శనంలోనూ,తలనీలాల సమర్పణలోనూ భక్తులకు మెరుగైన సేవలు అందిస్తున్నారు.గతంలో కేవలం 4నుంచి 5వందలోపు భక్తులకు బఫే సిస్టమ్‌లో అన్నదానం చేశేవారు.ప్రస్తుతం సమూల మూర్పులు చేశారు.శుచిశుభ్రత తోపాటు నాణ్యతా ప్రమాణాలుతో అన్నప్రసాదాలు అడిగినవారికి కాదనకుండా ఉదయం 10గం॥ నుంచి సాయంకాలం 4గం॥ వరకు తిరుపతి దేవాలయంలాగా వండి వడ్డిస్తున్నారు.టేబుల్ భోజనం ఏర్పాటు చేశారు. దీంతో ప్రతి శనివారం సుమారు సరాసరిన 6వేల మందికి పైగా ఉచితంగా భోజనం చేస్తున్నారు.దీంతో ఆలయప్రాంగణంలో గాల్వెన్‌షెడ్‌ల ఏర్పాటు చేశారు.స్నానాల గదులు,పొంగళ్లషెడ్,తలనీలాలషెడ్,దర్శనక్యూ,స్నానాలగదల వసతి మెరుగు పర్చారు.దీంతో సుమారు రూ.9కోట్లు తో అభివృద్ధిపనులు త్వరలో ప్రారంభి స్తున్నట్లు ఆలయ అధికారి శ్రీనివాసరావు చెప్తున్నారు.దీంతో భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తద్వారా ఆలయానికి ఆదాయం గణనీయంగా పెరిగింది.పెళ్లి బంతులు కూడా నిలుపుదల చేసుకుని, పెళ్లివారితోపాటు,వారి బంధువులు సైతం ఉచితబోజనశాలలో బోంచేయడం ఆనవాయితీ అయింది. తద్వారా స్వామి వారి ఖ్యాతి దశదిశలా విజృంబిస్తుంది. ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. దీంతో భక్తుల ద్వారానే ప్రతి మూడునెలలకు ఒకసారి దాదాపు రూ.1కోటి దాకా వస్తుంది.

**సమస్యలేంటంటే...దర్శనక్యూలో బల్లలు వేయాలి:** భక్తులు స్వామివారి దర్శనానికి వెళ్లే మార్గంలో అదిక సమయంల నిల్చోడానికి వయోవృద్ధులు, రోగులు వికలాంగులుతీవ్ర ఇబ్బంది పడుతున్నారు.పైగా దర్శన క్యూను ఒకే క్రమ పద్దతిలో లేదు. గుంపుగుంపులుగా వెళ్తున్నా రు. ఒకేవరసలో వెళ్లడం, ఎక్కువసేపు నిలబడాల్సి వచ్చినపుడు క్యూలోనే కూర్చొనే దానికి వీలుగా బల్లలు ఏర్పాటు చేయాలి.

**-వెయిటింగురూముగా పాతకళ్యాణమండపం:** స్వామివారికి మద్యాహ్నం 12గం॥నుంచి 1గం॥ వరకు నైవేద్యం చెల్లించాల్సి ఉంది. ఈ సమయంలో క్యూలోని భక్తులు అసహానానికి గురువుతున్నారు.ఇలాంటపుడు క్యూమార్గ మద్యలో గల పాత కళ్యాణమండపాన్ని వెయిటింగురాముగా ఏర్పాటుచేయవచ్చు. అక్కడ బల్లలు ఏర్పాటుచేసి కూర్చొపెడితే సౌకర్యంగా ఉంటుంది.

**- మెట్లు ఎక్కలేక అల్లాడుతున్న భక్తులు:** స్వామి వారి దర్శనానంతరం తిరుగు ప్రయాణములో శివాలయం నుంచి లడ్డుకౌంటర్ వచ్చేదారిలోగల మెట్లు ఎక్కిరాలేక భక్తులు అల్లాడుతున్నారు.ఇక్కడ సులభంగా వచ్చేందుకు స్లాబు లేదా ప్రత్యామ్నయం ఏర్పాటు చేయాలి.

**- సిబ్బంది డ్యూటీలు మార్చాలి:** ఆలయంలో దినసరి కూలీలుకు డ్యూటీలు వేయడం గోప్యంగా ఉంచాలి. క్యూ నిర్వహణ, తలనీలాల మండపం, లడ్డు కౌంటర్, టికెట్ కౌంటర్, శివాలయం,అమ్మవారిఆలయం, స్నానాల గదులు, వాహనపూజలు, వాహనపార్కింగ్ తదితర ప్రాంతాలలో వీరి సేవలు వినియోగిస్తుంటారు. అయితే వీరికి ప్రతివారం ఒకే చోట డ్యూటీలు నిర్వహిస్తున్నందున పలు ఇబ్బందులకు ఎదురవుతున్నాయి.ఒకవారం ఒకచోట డ్యూటీవేసిన వ్యక్తిని మరో వారం ఇంకొక చోటవేయాలి.డ్యూటీ ఎక్కడ అనేది ఏరోజుకారోజు ముందుగా తెలియపరచాలి.



- క్షురకులకి భక్తులను సమానంగా ఇవ్వాలి: క్షౌరశాలలో సుమారు 30మందికి పైగా క్షురకులు ఉంటారు. అయితీ భక్తులును అందరి వద్దకు సమానంగా పంపాలి. అలాకాకుండా ఒకరివద్దనే ఎక్కువ మంది సమూహంగా ఉంటున్నారు. దీని వలన భక్తులు ఇబ్బందిపడుతున్నారు.

**పార్కింగ్ షెడ్ వేయాలి :** రోజుకి సుమారు 3వేలకి పైగా వాహనాలు కొండపైకి వస్తుంటాయి.పార్కింగ్ షెడ్ లేదు. ఇవన్నీ ఎండలో అడ్డదిడ్డంగా ఉంటాయి. ఒక షెడ్ ఏర్పాటుచేసి క్రమపద్దతిలో పార్కింగ్ చేయాలి. ఇక్కడ తగినంతమందిని సిబ్బందిని ఉంచాలి.

**- మెట్ల దారిలో లైట్లువేయించాలి:** కొండకింద నుంచి పైకి మెట్ల మార్గంలో నడిచేభక్తులుకు లైటింగు సౌకర్యం లేదు. పైగా మెట్లపొడుగునా చెట్లు దారికి అడ్డంగా వస్తున్నాయి. వీటిని తొలగించి ఎండావాన రాకుండా గాల్వెన్ షెడ్‌లు వేయించాలి. దారిపొడువునా బల్లలు వేయించాలి.

**- రానూపోనూ ఒకే దారి:** అమ్మవారి దేవాలయానికి వెళ్లే మార్గంలో రానూపోనూ ఒకే మెట్లదారి ఉంది.దీంతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు

**- సేవకులును క్రమపద్ధతిలో ఉంచాలి:** అన్నదాన కార్యక్రమంలో పలువురు సేవకులు వ్యవహారశైలి విమర్శనాత్మకంగా ఉంది.వేలమంది భోజనం చేసే సమయంలో పలువురి ప్రవర్తన పలువురికి ఇబ్బందిగా ఉంది.గమనించి చిత్తశుద్ధి అంకితభావంతో పనిచేసే వారిని గుర్తించి వారిని బాధ్యతాయుతంగా పనిచేయించాలి.ఈ విషయంపై ఆలయ కమీషనర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ నిబందనల మేరకు విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.వసతులు మెరుగపరిచెందుకు చర్యలు తీసుకుంటున్నట్లున్నట్లు తెలిపారు.

## నవంబరు 7న కార్తీకమాస దీపోత్సవ వేడుక



**నెల్లూరు కలెక్టరేట్, అక్టోబరు 30 ప్రభాతవార్త** కార్తీకమాసం పురస్కరించుకొని నవంబరు 7న నెల్లూరు ఇరుగాళమ్మ గుడి సమీపంలోని గణేష్ నిమజ్జన ఘాట్‌లో కార్తీకమాస దీపోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెల్లూరులోని కస్తూరిదేవీ గార్డెన్స్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్తీక దీపోత్సవ వేడుకలకు పెద్ద ఎత్తున ప్రజలు తరలిరావాలన్నారు. ఈ సందర్భంగా గణేష్ నిమజ్జనఘాట్‌లో ఏర్పాటుచేసిన శివలింగానికి భక్తులే స్వయంగా అభిషేకాలు చేసుకోవచ్చన్న ఎమ్మెల్యే వారణాసిలో మహాదేవునికి అభిషేకం చేసే అర్చకులే ఇక్కడికి వచ్చి పూజలు నిర్వహిస్తారన్నారు. ఈ సందర్భంగా 1008 కార్తీకదీపాలు వెలిగించి శోభాయాత్ర నిర్వహిస్తామన్న ఆయన 12వ తేదీ జీవనదుల నుండి తీసుకొచ్చిన పవిత్రజలాలను చల్లుకుంటూ శోభాయాత్ర వైభవోపేతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

## జొన్నవాడ కామాక్షితాయి అన్నదానానికి 25 వేలు



**బుచ్చి అక్టోబర్ 30 ప్రభాతవార్త:** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి ,కామాక్షితాయి అమ్మవారి సన్నిధిలో అన్నదానానికి హైదరాబాద్‌కు చెందిన ఒరుగంటి శ్రీనివాసశర్మ అన్నదానానికి 25 వేల రూపాయలు అందజేసినట్లు దేవస్థానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తెలిపారు.ఈ సందర్భంగా దాత గోత్రనామాలతో పూజలు చేయించి వారికి శేష వస్త్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ ఇఒ డబ్బుగుంట వెంకటేశ్వర్లు,పాలక మండలి సభ్యులు,ఆలయ ప్రధానార్చకులు గంగా ప్రసాద్ పాల్గొన్నారు.

## చినుకు పడితే చిత్తడిగా మారే ప్రభుత్వ కార్యాలయాలు



**ఉదయగిరి అక్టోబర్ 30 ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఉదయగిరిలో తహసీల్దారు కార్యాలయం,రిజిస్ట్రార్ ఆఫీస్,ఉపఖజానా కార్యాలయం సముదాయాలలో చిన్నపాటి వర్షానికే ఆ ప్రాంతమంతా బురదగుంటగా మారిపోతుండి చుట్టుపక్కల గ్రామాల నుండి ప్రభుత్వ కార్యాలయాలలో తమ పనుల కోసం వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు.ఉదయగిరిలో డ్రైనేజ్ వ్యవస్థ అంతంతమాత్రంగా ఉండడం చేత కొద్ది పాటి వర్షానికే డ్రైనేజీలు పొంగి ఆ నీరంతా తహసీల్దారు కార్యాలయం ప్రాంగణంలోనికి వచ్చి చేరడంతో దుర్గంధం వస్తుంది.ఈ విషయమై అనేక సార్లు పత్రికల ద్వారా ఉదయగిరిలోని ప్రజాప్రతినిధులకు అధికారులకు ఎన్ని సార్లు తెలియజేసినా కనీసం అవిషయమై ఎవ్వరు కూడా స్పందించడం లేదు. కాలినడకన వచ్చిన ప్రజలు బురదనీళ్ళలో నడుచుకుంటు కార్యాలయాలలోనికి వెళ్లలేక కనీసం ఇప్పటికైనా అధికారులు గుర్తించి ఈ సమస్యకు పరిష్కారాన్ని చూపెట్టాలని కోరుతున్నారు.

## అంధ వృద్ధ యాచకుడికి నిత్యావసర వస్తువులు పంపిణీ



**కావలి రూరల్, అక్టోబరు 30 ప్రభాతవార్త:** కావలి పట్టణం కాలేరిగుంట సమీపంలో పట్టలతో ఇల్లు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న అనాథ, అంధ వృద్ధ యాచకుడు మేకల కన్నయ్యకు సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సంస్థ సభ్యులు కె.మానస నెల వారీ నిత్యావసర వస్తువులు, బియ్యం, పండ్లు, గృహోపకరణాలు, కుర్చీ, దుప్పట్లు, కొంత నగదు అందజేశారు. ఈ సందర్భంగా సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ కన్నయ్యకు గత ఆరు సంవత్సరాల నుండి ప్రతి నెల అవసరమైన నిత్యావసర వస్తువులు, బియ్యం అందజేస్తున్నామన్నారు. కన్నయ్యకు రేషన్ కార్డు, ఆధార్ కార్డులు లేవన్నారు. వృద్ధాప్య పింఛను కూడా రాకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం కన్నయ్య కంటి చూపు కూడా కోల్పోయి అనేక ఇబ్బందులు పడుతున్నాడన్నారు. పట్టణంలో యాచించుకుంటూ దౌర్భాగ్య జీవితం అనుభవిస్తున్న కన్నయ్యకు కొన్ని నెలలుగా నిత్యావసర వస్తువులు, బియ్యం, నగదు అందజేస్తున్న మానసకు ధన్యవాదాలు తెలిపారు.

## మాజీ ఎంఎల్‌సి ప్రత్యేక పూజలు



**కోవూరు అక్టోబర్ 30 ప్రభాతవార్త:** కోవూరు మండలం చిన్నపడుగుపాడు ప్రాంతంలో వెలసి యున్న నేంద్రస్వామి పుట్ట వద్ద ఆదివారం తెలంగాణకు చెందిన మాజీ శాసనమండలి సభ్యులు కొండా మురళీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ ప్రాంతాంలో గత సంవత్సరాలుగా రుత్వికో ప్రవేట్‌లిమిటెడ్ చైర్మెన్ గుండుబోయిన ప్రసాద్‌యాదవ్ ప్రత్యేక పూజలను నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో తెలంగాణాకు సంబం దించిన వ్యాపారవేత్తలుతోపాటు ఇంటూరు శ్రీహరి, కోవూరు కి చెందిన టిడిపి నాయకులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## కార్తీక సోమవారం ప్రత్యేక పూజలు నేడు



**కోవూరు,అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో కార్తీక మాసంలో వచ్చే మొదటి సోమవారం ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి దేవాలయంతో పాటు ప్రాంగణంలో కూడా ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి రుద్రాభిషేక పూజలు నిర్వహించేలా ఆలయ ప్రధాన అర్చకులు విశ్వనాధం సుబ్బరామయ్య చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కోవూరు ఏఎంసీ చైర్మన్ పచ్చిపాల రాధాకృష్ణారెడ్డి, విజయలక్ష్మి దంపతులు వ్యవహించనున్నారు. ఆలయ చైర్మన్ బి. సురేష్ దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షిసు_న్నారు.

## ఐదవ రోజు అయ్యప్ప స్వాములకు అన్నదానం

రాపూరు, అక్టోబరు 30 ప్రభాతవార్త: మండల కేంద్రమైన రాపూరులోని శ్రీశ్రీశ్రీ మహావిష్ణువు, శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి వారి ఆలయంలో కార్తీక మాసం సందర్భంగా అయ్యప్ప స్వాములకు నిర్వహిస్తున్న అన్నదానం ఐదవ రోజైన శనివారం నిర్వహించారు. ఉదయం స్వామి వారి ఆలయంలో శ్రీ మహావిష్ణువుకు, శ్రీ అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున్న భక్తులు అయ్యప్ప మాలాధారణ చేసుకున్నారు. మద్యాహ్నం స్వామి వార్లకు పూజలు నిర్వహించిన అనంతరంమాలాధరణ చేసిన అయ్యప్ప స్వాములకు, గోవింద స్వాములకు అన్నదానం నిర్వహించారు. మూడవ రోజు అయ్యప్ప స్వాములకు గోవింద స్వాములకు మద్యాహ్నం బిక్ష కార్యక్రమానికి ఉభయదాతలుగా ఉట్ల సూర్యనారాయణ,సుశీల, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ స్వాతి హస్విక్, డాక్టర్ దినేష్ కుమార్, డాక్టర్ శాంతి ఝాన్సీ రాణీలు నిర్వహించారు. నిర్వహించారు. పెద్ద ఎత్తున స్వాములు ఈ కార్యక్రమంలో పాల్గోని మద్యాహ్నం బిక్ష స్వీకరించారు.

## క్రాపులోను నిబంధనలు కఠినతరం చేసిన ప్రగతిబ్యాంక్




**వలేటివారిపాలెం అక్టోబరు 30, ప్రభాత వార్త:** పంటరుణాలను రెన్యువల్ చేయడంలో ఆంధ్రప్రగతిబ్యాంకు మేనేజ్‌మెంట్ నిబంధనలను కఠినతరం చేసింది.దీంతో రైతులు పంటరుణాలను సకాలంలో చెల్లించలేక అల్లాడు తున్నారు. ఇందుకోసం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వలేటివారిపాలెం ఏపీజీబీ నుంచి సుమారు రైతులు పొగాకు,వరి,ప్రత్తి, శనగ,మినుము తదితర పంటలతోపాటు ఇతరత్రా అవసరాల నిమిత్తం సుమారు రూ. 26కోట్లు దాకా రుణం తీసుకున్నారు.అయితే ఇందులో పంటరుణాలకు అయిన వడ్డీని సకాలంలో చెల్లించి సదరు రుణాలను రెన్యువల్ చేయించుకొనడం ఆనవాయితీ.దీంతో రైతులకు ఆర్థిక వెసులుబాటు ఉండేది.అయితే ఈ ఏడాది అకస్మాత్తుగా నిబంధనలను కఠినతరం చేశారు.లోను మొత్తమును చెల్లించాల్సిందేనని బ్యాంకు అధికారులు హుకుం జారీచేస్తున్నారు.వడ్డీ చెల్లించి లోను రెన్యువల్ చేసుకోవడానికి వచ్చిన ఈసమయంలో లోనుమొత్తం చెల్లించాలంటే సాధ్యం కాదని చేతులెత్తేస్తున్నారు.అప్పుచేసి తెచ్చుకొని సాగుకు సమాయత్తం అవుతున్న ఈ తరుణంలో ఆదుకోవాల్సిన బ్యాంకులే వడ్డీతోను మొత్తం లోను చెల్లించాలనడం సమంజసమేనా అని ప్రశ్నిస్తున్నారు.ఉదాహరణకు ఒక్కొక్క రైతు సరాసరిన రూ.2లక్షలకి పైగా క్రాపులోను తీసుకున్నారు.ప్రస్తుతం ఈ అప్పు అంతా చెల్లించాల్సి ఉంది. లేకపోతే డిఫాల్టర్‌గా బావిస్తారు.దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.దీంతో ఇప్పటికే ఏపీజీబీని ఆదరించిన రైతులు తీవ్ర వ్యతిరేకం వ్యక్తం చేస్తున్నారు. స్టేట్‌బ్యాంక్‌లో యధావిధిగా వడ్డీ చెల్లిస్తే లోను రెన్యువల్ చేస్తున్నారు. అయితే ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు వలేటివారిపాలెంలో మాత్రం లోను మొత్తం సొమ్ము చెల్లించాల్సిందేనని పట్టుపడుతున్నారు.దీంతో రైతులు ఆశాఖ యాజమాన్యాన్ని నిందిస్తున్నారు. అన్ని బ్యాంకులకంటే తమ బ్యాంకు రైతులకు ప్రత్యేక రాయితీలు ఇస్తుందని ఒక పక్క ప్రచారం చేసుకుంటూ రైతులునే ఇబ్బందిపెట్టే చర్యకు పాల్పడడం దుర్మార్గమని పలువురు ఆరోపిస్తున్నారు. ఆదరించినందుకే నెత్తిన టోపీ: ఏపీజీబీపై నమ్మకంతో ఇతర బ్యాంకుల నుంచి ఏపీజీబీ ఖాతాదారులుగా మారినందున తమ నెత్తిన టోపీ పెట్టారని పలువురు ఖాతాదారులు వాపోతున్నారు.పరిసర వాణిజ్య బ్యాంకులు వడ్డీ చెల్లిస్తే పంటరుణాన్ని రెన్యువల్ చేస్తుంటే ఏపీజీబీ మాత్రం ఇందుకు విర్ధుంగా లోను మొత్తం చెల్లించాలని డిమాండ్ చేయడాన్ని పలువురు ఆక్షేపిస్తున్నారు. 2014 నవంబరు 14న వలేటివారిపాలెంలో ఏపీజీబీ శాఖను ఏర్పాటు చేశారు.ఖాతాదారులకు సత్వర సేవలు అందిస్తామని,ఇతర బ్యాంకులతో సమానంగా తమ బ్యాంకులో అన్ని సౌకర్యాలు ఉన్నాయని ప్రారంభోత్సవసందర్భంగా ఆనాటి రీజినల్ మేనేజర్ ప్రసాద్ ఇతర సందర్భాలలో అప్పటి ఆర్ఎంలు రామసుబ్బారావు,ఓబయ్యలు ఊదరకొట్టారు. ఆనాటి మేనేజర్ నాగేశ్వరరావు చొరవతో పలువురు ఎస్‌బిఐ ఖాతాదారులు సైతం క్రాపు లోనులు రద్దుచేసుకొని ఈ బ్యాంకులో చేరారు. మాలకొండ ఆలయంతోపాటు పలువురు డిపాజిట్‌దారుల నుంచి అనతి కాలంలోనే ఆశించిన రీతిలో డిపాజిట్స్ సేకరించారు.అయితే ఆ తరువాత క్రమేపి బ్యాంకుపై ఖాతాదారులకు విశ్వాసం సన్నగిల్లింది.బ్యాంక్ ఏటీఎం ఏనాడు సక్రంగా పనిచేయదు.మాలకొండ డిపాజిట్ సైతం వెనక్కి వెళ్లాయి. ఈ నేపద్యంలో ఇటీవల రాజశేఖర్ అనే మేనేజర్ విధుల్లో చేరారు.రూ. 26కోట్లుకిపైగా అడ్వాన్స్‌లు,రూ.46కోట్లకి పైగా డిపాజిట్స్‌స్థాయికి చేరింది.పురోగతి సాధిస్తున్న నేపద్యంలో తాజాగా పంటరుణాల చెల్లింపులో చోటుచేసుకున్న పరిణామాలతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మూరు మూల ప్రాంతంలో గల చిన్నసన్నకారు రైతులుకు ఈ విషయంలో వెసులుబాటు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు.ఈ విషయమై మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ బ్యాంకు నిబందనల మేరకే తాము పనిచేస్తున్నట్లు తెలిపారు.

## మహజన టీచర్స్ అసోసియేషన్ ఏకగ్రీవం



**కోవూరు,అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరులోని ఎన్జీవో కార్యాలయంలో కోవూరు మండల బహుజన టీచర్స్ అసోసియేషన్ ఎన్నికలను ఎన్నికల అధికారి బి. చిన్నయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నిక పూర్తిస్థాయిలో ఏకగ్రీవమైంది. అసోసియేషన్ గౌరవాధ్యక్షులుగా జి. మల్లికార్జున్‌రావు, అధ్యక్షులుగా ఎస్. బాబు, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా ఏ. అరుంధతి, ప్రధాన కార్యదర్శిగా ఎంపీ నరసింహులు, కోశాధికారిగా ఏ. విజయమ్మ, అడిషనల్ ప్రధాన కార్యదర్శిగా డి. దేవిక, మండల కార్యదర్శులుగా ఎంఎస్ కుమారి, టి. సంపూర్ణమ్మ, కె. సుజని, ఎన్. నీరజ, పి. తిరుమల, మండల ఉపాధ్యక్షులుగా ఏ. గీతామాధురి, ఎన్. సధా కుమారిలు ఏకగ్రీవంగా ఎంపికైనారు. ఎన్నికైన వీరిని పూలమాలతో ప్రత్యేకంగా అభినందించారు. అంతకుముందు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన తిప్పిరెడ్డి



**వింజమూరు,అక్టోబర్30,ప్రభాతవార్త:** వింజమూరు మండల బాలకృష్ణ ఫ్యాన్స్ అధ్యక్షుడు షేక్ షరీఫ్ కుమార్తె కు ఇటీవల వివాహమైన సంగతి తెలిసిందే .ఈ సందర్భంగా ఆదివారం వింజమూరు మాజీ జడ్పీటిసి సభ్యులు తిప్పిరెడ్డి నారపరెడ్డి షరీఫ్ నివాసానికి వెళ్ళి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

## పిడిఎఫ్ అభ్యర్దులను గెలిపించండి



**బుచ్చి అక్టోబర్ 30 ప్రభాతవార్త:** ప్రజలు,ఉద్యోగుల తరపున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు ప్రజా గొంతుకగా పనిచేసే పిడిఎఫ్ అభ్యర్దులను ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్యే ఎన్నికలలో గెలిపించాలని తూర్పు రాయలసీమ పిడిఎఫ్ ఉపాధ్యాయుల ఎమ్మెల్యే అభ్యర్ది పి బాబురెడ్డి కోరారు.బుచ్చిరెడ్డిపాళెంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడుతు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విదానాల వల్ల ఉద్యోగ వర్గాలు నిరుద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ఎన్నికల సమయంలో వైసిపి ఇచ్చిన ఒక్క హామిని కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన పిఆర్‌సి వల్ల ఉద్యోగస్తులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

పాఠశాలల విలీనం పేరుతో ఉపాధ్యాయు పోస్టులలో కోత విదిస్తున్నారని విమర్శించారు.సమస్యలను ఎదుర్కోవాలంటే పిడిఎఫ్ అభ్యర్దులను గెలిపించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో జిల్లా ప్రదానకార్యదర్శి వివి శేషులు, జిల్లా కోశాధికారి మురళీ,రాష్ట్ర కౌన్సిలర్ కెవి శ్రావణ్‌కుమార్, జిల్లా కుటుంబసంక్షేమ పదకం డైరక్టర్ టి గోపాలకృష్ణమూర్తి, బుచ్చి,సంగం,దగదర్తి, మండలాల అద్యక్ష,ప్రదానకార్యదర్శులు షేక్ అహ్మద్‌భాషా, ఎస్ హజరత్‌బాబు, గంగాధర్, రసూల్,గోపి, తదితర యూటిఎఫ్‌నాయకులు పాల్గోన్నారు.

## ఘనంగా అన్నదానం



**కోవూరు,అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ పరిధిలోని నాగులపుట్ట వద్ద ఆదివారం టీడీపీ సీనియర్ నాయకులు గుండుబోయిన మస్తానయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను ఘనంగా నిర్వహించారు.భారీస్థాయిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి ప్రజలు పెద్దసంఖ్యలో ఈ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. టీడీపీ నాయకులు మండల పార్టీ అధ్యక్షుడు ఇంతా మల్లారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు నాగరాజు, నాటకరాణి వెంకట్, ఆదాల శివారెడ్డి, వేగూరు సుబ్బానాయుడు, నెల్లూరు రవీంద్రరెడ్డి, డీలర్స్ అసోసియేషన్ నేతలు కృష్ణారెడ్డి, కోటిలింగాలు, భాస్కర్, రవీంద్ర, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

### కాశీనాయన ఆశ్రమాన్ని సందర్శించిన బులియన్‌మర్చంట్ అసోసియేషన్ సభ్యులు

**ఆత్మకూరు,అక్టోబర్30,ప్రభాతవార్త:** ఆత్మకూరులోని కాశీనాయన ఆశ్రమాన్ని ఆదివారం నెల్లూరు బులియన్‌మర్చంట్ ్స అసోసియేషన్ సభ్యులు సందర్శించారు.నెల్లూరు పట్టణ బంగారు వ్యాపారస్తుల సంఘం సభ్యులు వారి కుటుంబ సభ్యులతో కాశీనాయన ఆశ్రమానికి వనవిహారానికి వచ్చారు. ఈసందర్భంగా ఆత్మకూరు పట్టణ ఆర్యవైశ్య సంఘ సభ్యులు వారిని సాదరంగా ఆహ్వానించారు. అనంతరం వారు కాశీనాయన ఆ శ్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి రాకతో సాయంత్రం వరకు ఆశ్రమంలో కోలాహలం నెలకొంది.

## అడవిని తలపిస్తున్న అంబేద్కర్ స్టడీ సర్కిల్ పునాది స్థలం



**నెల్లూరు టౌన్, అక్టోబరు 30, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రమైన నెల్లూరు నగరం నడిబొడ్డులో కొండాయపాళెం గేటు వద్ద పురాతన ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్ ప్రాంగణంలో సుమారు రూ.6.5 కోట్ల ప్రాథమిక అంచనాలతో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు భవన నిర్మాణాలు చేపట్టేందుకు గత ఐదేళ్ల క్రితం శంకుస్థాపన జరిగింది. నిర్మాణాలు త్వరితగతిన చేపట్టేందుకు టెండర్ల ద్వారా కాంట్రాక్టరుకు అప్పగించారు. కాంట్రాక్టు బేస్మటం వరకు నిర్మాణ పనులు చేపట్టగా అందుకు సంబంధించిన బిల్లులకు నిధులు విడుదల చేయకపోవడంతో ఈ పనులు అర్థాంతరంగా నిలిచిపోయినట్లు విశ్వసనీయ సమాచారం. ఈ భవన నిర్మాణాలు ఈ పూర్తయితే ఇక్కడే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గ్రంథాలయము, కమ్యూనిటీ హాలు అన్నీ ఒకే ప్రాంగణంలో ఉండే విధంగా వివిధ దళిత సంఘాల నాయకులు ప్రణాళికలు రూపొందించారు. నిరుద్యోగ దళిత యువతీ యువకులకు ఈ స్టడీ సర్కిల్‌లో ఐఎఎస్, ఏపీపీఎస్సీ గ్రూప్ 1 నుంచి గ్రూప్ 4 వరకు ఉద్యోగాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. తద్వారా దళిత యువత ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడి ఆయా కుటుంబాలు అభివృద్ధి బాటలో పయనిస్తోందని ఈ స్టడీ సర్కిల్ ముఖ్య ఉద్దేశం. రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనే అర్థాంతరంగా నిలిచిపోయిన ఈ భవన నిర్మాణ పనులు ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ హయాంలోనైనా త్వరితగతిన పూర్తవుతాయని దళిత సంఘాలు అభిప్రాయపడ్డాయి. అయితే ఈ ప్రభుత్వము ఏర్పడి మూడేళ్లు పూర్తయినప్పటికీ ఈ భవన నిర్మాణాల పనులు చేపట్టేందుకు మూడు రూపాయలు కూడా విడుదల చేయలేదని కొందరు దళిత సంఘ నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్టడీ సర్కిల్ భవన నిర్మాణాలు పూర్తి చేసుకుని గ్రూప్స్‌కు శిక్షణ ప్రారంభమైతే దళిత యువత ఎక్కడ అభివృద్ధి చెందుతారోనని తలచి దళితులను అణగదొక్కేందుకు అంతర్గతంగా దాగి ఉన్న ఓ కుట్రలో భాగంగానే ఈ భవన నిర్మాణ పనులు పూర్తి కాకుండా చేస్తున్నారని ఓ దళిత సంఘ నాయకులు తమ వారి వద్ద వెల్లపుచ్చుకున్నట్లు సమాచారం. నెల్లూరు - గూడూరు ప్రధాన రహదారికి పడమర వైపున నిర్మించ తలపెట్టిన ఈ భవన నిర్మాణ పనులు అర్థాంతరంగా ఆగిపోవడంతో వివిధ రకాల మొక్కలు ప్రాంగణమంతా ఏపుగా పెరిగి అడవిలా మారి ఉంది. ఇప్పటికైనా ప్రస్తుత అంచనాలకు అనుగుణంగా భవన నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేసి త్వరితగతిన పూర్తి చేయాల్సి న ఆవశ్యకత ఎంతైనా ఉందని వివిధ దళిత సంఘాలు విజ్ఞప్తి చేస్తున్నాయి.

## మర్రిపాడు ప్రభుత్వాసుపత్రిలో సిబ్బంది లేక రోగుల అగచాట్లు



మర్రిపాడు,అక్టోబర్30,ప్రభాతవార్త: మర్రిపాడు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 24గంటల వైద్యం అందుబాటులో లేక మండల వాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మర్రిపాడు మండలం పొంగూరుకు చెందిన ఓమహిళ కుక్కకాటుకు గురికాగా చికిత్సకై మర్రిపాడు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. అక్కడ సిబ్బంది లేకపోవడంతో బాధిత మహిళ, ఆమె బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. కుక్క కాటుకు గురైన మహిళ 4గంటల ప్రాంతంలో మర్రిపాడు ప్రభుత్వాసుపత్రి రాగా 40నిముషాల పాటు



సిబ్బంది ఎవరూ రాకపోవడంతో బాధిత మహిళ చాలా సేపు హాస్పెల్ బయట ఆటోలోనే ఉండాల్సి విచ్చంది. వైద్యులు అందుబాటులో లేకపోవ డంతో సరైన సమయంలో వైద్యం అందకపోవడం వలన ఆమెకు తీవ్ర రక్తశ్రావమైంది. సామాన్య ప్రజలు ఇబ్బంది పడాల్సి వస్తుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి మర్రిపాడు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## తిరుపతి సభకు బయలుదేరిన బిఎస్‌పి నేతలు



**ఆత్మకూరు,అక్టోబర్30,ప్రభాతవార్త:** తిరుపతిలో ఆదివారం జరిగే రాయలసీమ బహుజన రాజా ్యధికారి సభకు ఆత్మకూరు బియస్పీ అధ్యక్షులు నంద ఓబులేశు ఆధ్వర్యంలో రెండు బస్సుల్లో వందమంది కార్యకర్తలు బయలుదేరి తిరుపతికి వెళ్ళారు.

## గుంటూరు వెంకట్రావ్ సేవలు మరువలేనివి



**బుచ్చి అక్టోబర్ 30 ప్రభాతవార్త** ఉపాధ్యాయుల సమస్యలపట్ల అలుపెరగని పోరాటం చేసిన యుటిఎఫ్ నాయకులు గుంటూరు వెంకట్రావ్ సేవలు మరువలేనివని ఎమ్మెల్యే అభ్యర్థి బాపిరెడ్డి కొనియాడారు. దివంగత గుంటూరు వెంకట్రావ్ ప్రథమ వర్ధంతి పురస్కరించుకొని ఆయన స్వగ్రహంలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయులు,యుటిఎఫ్ నాయకులు ఆయనకు ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాపిరెడ్డి మాట్లాడుతు వెంకట్రావ్ యుటిఫ్ నాయకుడుగా ఉపాధ్యాయులకు ఎంతో సేవ చేశారని,ఆయన తల్లి పేరుతో భవనిర్మాణం కూడా చేశారని అన్నారు. ఆయన బాటలోనే వారి కుటుంబసభ్యులు కూడా నడుస్తున్నారని వారిని అభినందించారు.ఈ సందర్భంగా వెంకట్రావ్ సతీమణి మల్లేశ్వరీ,కుమారుడు రేవంత్,కూతురు రూపాదేవి,అల్లుడు పూర్ణ చంద్ర యుటిఎఫ్ నాయకులకు 50 వేల రూపాయాలు నగదు అందజేశారు. అలాగే సిపిఎం పార్టీకి మరో 50 వేల రూపాయాలు నగదును అందజేశారు.ఈకార్యక్రమంలో సిఐటియునాయకులు వి.



వి శేషులు, ఎ.మురళీదర్‌రావు, కె.వి శ్రావణ్‌కుమార్, టి.గోపాలకృష్ణమూర్తి, కె గంగాధర్, కే.వేణుగోపాల్,వి గోపి, ఎస్ .కే అహ్మద్‌భాష, జి .నాగభూషణం, వి.రమాదేవి, పి దోరసానమ్మ, సిపిఎం నాయకులు ముత్యాల గురునాధం, చల్లకొలుసు మల్లికార్జున, పి .శ్రీనివాసులు, ఎమ్.మోహన్‌రావు,షేక్ జానీభాషా పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు,యుటిఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

**నివాళులర్పించిన పుట్టా** వెంకట్రావ్ ప్రథమ వర్ధంతి సందర్బంగా జొన్నవాడ దేవస్దానం చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు,ఆయన సతీమణి పుట్టా లక్ష్మీకాంతమ్మ,ట్రస్టుబోర్డు సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, గుంటూరు కామేశ్వరీ,ముంగరశివకుమార్, ఆములూరు విమల, తిరుమూరు సుప్రజ,వైసిపిప నాయకులు గుంటూరు వెంకటేశ్వర్లు ఘనంగా నివాళులర్పించారు.

వెంకట్రావ్‌కు నివాళుర్పించిన జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి జిల్లా బిసివేల్ఫర్ అధికారి వై వెంకటయ్య, ఎబిసి డబ్ల్యూ శ్రీదేవి,కావలి ఎబిసిడబ్ల్యూ,పలువురు సంక్షేమాధికారులు వెంకట్రావ్‌కు ఘన నివాళుర్పిం చారు. ఈకార్యక్రమంలో మదిరి శ్రీనివాసులు,కుటుంబసభ్యులు,వెంకట్రావ్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 31 లోగా పక్కా గృహాలు అవసరమైన వారు దరఖాస్తు చేసుకోండి

**బిట్రగుంట, అక్టోబరు 30 ప్రభాతవార్త** బోగోలు మండలంలో నవరత్నాల పథకం కింద మంజూరైన స్థలాలలో కానీ సొంత స్థలం వుండి పక్కా గృహం లేని వారు ఈ నెల 31వ తేది లోగా ఆయా గ్రామ వాలంటీర్ల ద్వారా సచివాలయంలో లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు కోరారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మండలంలో అర్హులందరికి పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలనే లక్ష్యంతో ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో గల వాలంటీర్ల ద్వారా యుద్దప్రా తిపదికపై లబ్దిదారులను గుర్తించి వారికి మంజూరు చేసే బాధ్యతని అప్పుడప్పుడం జరిగిందన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కూడా ఎవరైనా అర్హులు వుంటే ఆయా సచివాలయాలలో నమోదు చేయించాల్సిందిగా ఆయన సూచించారు.

## బుచ్చి సిఐ,ఎస్ఐలను అభినందించిన జిల్లా ఎస్పి



**బుచ్చి అక్టోబర్ 31 ప్రభాతవార్త** సమయ స్పూర్తితో వ్యవహారించి కసాయి కొడుకు కుట్ర భగ్నం చేసి రెండు నిండు ప్రాణాలు కాపాడిన బుచ్చిరెడ్డిపాళెం సి.ఐ చిట్టెం కోటేశ్వ రరావు ను ,ఎస్ఐ వీరప్రతాప్‌ను జిల్లా ఎస్పి విజయరావు అభినందించారు.వారికి రివార్డు అందజేశారు. తండ్రిని చంపితే 3 లక్షలు, తల్లిని చంపితే ఐదు లక్షలు సుఫారి...కత్తులు కొని కారులో పెట్టాడు.... రెక్కి నిర్వహించారు. కావలికి చెం దిన ఒ నరరూప రాక్షసుడు మురుసు లక్ష్మీనా రాయణ పథకాన్ని భగ్నం చేసి రెండు నిం దుప్రాణాలు కాపాడినందుకు బుచ్చిరెడ్డిపాళెం సిఐ,ఎస్ఐని జిల్లా ఎస్పి అభినందించాడు.బుచ్చిరెడిపాళెం సిఐ,ఎస్ఐ టీం ఇటీవల పలు కేసులు చేదించి ఉన్నతాధికారుల చేత ప్రశంసలు అందుకోవడం పట్ల పలువురు వార్ని అభినందిస్తున్నారు.

## ఘనంగా 19వ సాయిబాబా భజన మందిర వార్షికోత్సవ వేడుకలు



**ఆత్మకూరు,అక్టోబర్30,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని వైశ్యబజార్‌లో ఉన్న షిరిడి సాయిబాబా భజన మందిరం 19వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. శివాలయం పూజారి శివయ్యస్వామి పాల్గొని వార్షికోత్సవంలో గుడిలోని సాయిబాబా చిత్రపటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయిబాబా మందిరానికి భక్తులు భారీ సంఖ్యలో హాజరై ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈసందర్భంగా షిరిడి సాయిబాబా మహత్యాలను, కీర్తనలను శివయ్య స్వామి వివరించారు. దేవాలయ 19వ వార్షికోత్సవ సంబరాలకు హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలను పంచిపెట్టారు.

## మురళీ కన్నబాబును సన్మానించిన దినేష్‌రెడ్డి



**కోవూరు,అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆదివారం హైదరాబాద్‌లో ఆత్మకూరు నియోజకవర్గ సీనియర్ టీడీపీ నాయకులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గూటూరు మురళీ కన్నబాబును మర్యాదపూర్వకంగా వారి స్వగృహంలో కలిసి బొకే శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పలు రాజ కీయ విషయాలపై ఇరువురు చర్చించుకున్నారు.

## కావలి తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల ఎన్నికలు ఏకగ్రీవం



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కావలి తాలూకా యూనిట్ ఎన్నికలు ఆదివారం కావలి ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఏకగ్రీవమయ్యాయి. ఎన్నికల అధికారిగా బి.సుధాకర్‌రెడ్డి, సహాయ ఎన్నికల అధికారిగా సోడా నాగరాజు వ్యవహరించారు. కార్యవర్గంలోని ప్రతి పదవికి ఒక్కొక్కరు మాత్రమే నామినేషన్ పత్రాలు దాఖలు చేశారని ఎన్నికల అధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. నామినేషన్ పత్రాలు అన్ని విధాల పరిశీలించిన అనంతరం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన ప్రకటించారు.

నూతన కార్యవర్గం...ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కావలి తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఎన్.శ్రీని వాసరావు, సహాధ్యక్షులుగా డాక్టర్ డి.ప్రసాద్, ఉపాధ్యక్షులుగా డాక్టర్ సి.హెచ్.శ్రావణ్‌కుమార్, ఇ.రవీంద్రకుమార్, సి.హెచ్.సుకుమార్ బాబు, ఎఫ్.లిల్లీకుమారి, డి.రత్నాకర్, యం.వి.సతీష్, ఎన్.శివరామకృష్ణలు ఎంపికయ్యారు. కార్యదర్శిగా ఎస్.శ్రీధర్‌బాబు, సంయుక్త కార్యదర్శులుగా సి.హెచ్.శ్రీలక్ష్మి, పి.శ్రీహరిబాబు, వి.రమేష్‌నాయుడు, ఎ.సుధాకర్, బి.వి.రాధాకుమారి, ఇ.కె.చలపతిరావు, బి.బేబిలు ఎన్నికయ్యారు. కోశాధికారిగా బి.పద్మజ ఎన్నికయ్యారు. ఈ నూతన కార్యవర్గ ఎన్నికల కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఏకగ్రీవంగా ఎంపిక కావడం పట్ల కావలి తాలూకా యూనిట్ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగించేలా పాటుపడాలి



**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ విజయదుందుభి మోగించేలా టిడిపి నాయకులు అహర్నిశలు కృషి చేయాలని ఆర్‌టిఎస్ రాష్ట్ర ట్రైనర్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, కావలి వాసి గుంటుపల్లి శ్రీదేవి చౌదరి తెలిపారు. బాపట్ల జిల్లా చీరాల, పర్చూరు నియోజక వర్గాలలో ఆదివారం రియల్ టైమ్ స్టాటజీపై శ్రీదేవి చౌదరి శిక్షణ ఇచ్చారు. బాపట్ల జిల్లా తెలు గుదేశం పార్టీ అధ్యక్షులు, పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జోన్ త్రి ఇన్‌చార్జ్, కొండెపి ఎమ్మెల్యే డోలా బాలవీరాంజనేయస్వామి, చీరాల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ యం.యం.కొండయ్య, పార్టీ అబ్జర్వర్ మాణిక్యాలరావు, తూర్పు రాయలసీమ ఎమ్మెల్సీ అభ్యర్థి కంచర్ల శ్రీకాంత్‌లు పాల్గొన్నారు. టిడిపి రాష్ట్ర పార్టీ నేతలు, రాష్ట్ర అనుబంధ కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, మండల పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, గ్రామ,వార్డు శాఖ అధ్యక్షులు పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆమె మాట్లాడారు. రాష్ట్రంలో గత ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి ఏఏ నియోజకవర్గాలలో ఓట్లు తగ్గాయో వాటిపై మనసుపెట్టాలన్నారు. గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు తిరిగి టిడిపికి ఓట్లువేసేలా అందరం పాటుపడాలన్నారు. రానున్న ఎన్నికలలో నారా చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలన, ఆడపడుచులు పడుతున్న ఇబ్బందులు,అవినీతి, అక్రమాలు, దాడులు, పోలీస్ కేసులపై ఆమె అవగాహన కల్పించారు. రియల్ టైమ్ స్టాటజీపై ఆమె ఇచ్చిన శిక్షణకు అందరి ప్రశంసలు అందుకున్నారు.

## సచివాలయాన్ని సందర్శించి ఎమ్మెల్యే మేకపాటి



విింజమూరు,అక్టోబర్30,ప్రభాతవార్త: వింజమూరు మండలం గుండెమడకల గ్రామ సచివాలయాన్ని ఆదివారం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి సందర్శించారు. సచివాలయ రికార్డులను, సిబ్బంది హాజరుపట్టికను ఎంపిడిఒ స్వరూపరాణితో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ముఖ్యమంత్రి ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. సచివాలయ సిబ్బందిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి మంచి వేతనాలిస్తుందన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించి ప్రజల విశ్వాసాన్ని పొందాలన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ రవీంద్రబాబు, పంచాయతీ రాజ్ ఎఇ తిరుమలయ్య, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ వరప్రసాద్, వెలుగు సిసి లాజర్, వైసిపి మండల కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి, వింజమూరు సొసైటీ చైర్మెన్ జూపల్లి రాజారావ్, నాయకులు అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి, సూరం వినోద్‌రెడ్డి, ఎన్.సంజీవరెడ్డి, మద్దూరు బాలకృష్ణారెడ్డి, మిడదాల రాజారెడ్డి, స్థానిక వైసిపినాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోషల్‌మీడియా కన్వీనర్‌గా అంకినపల్లి



**వింజమూరు,అక్టోబర్30,ప్రభాతవార్త:** ఉదయగిరి నియోజవర్గ వైసిపి సోషల్‌మీడియా కన్వీనర్‌గా అంకినపల్లి నర్శింహారెడ్డిని నియమించింది. ఆదివారం ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిని నర్శింహారెడ్డి గుండెమడకల గ్రామంలో కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా అంకినపల్లి మాట్లాడుతూ ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో జగనన్న బాటలో 2024లో ఉదయగిరి నియోజకవర్గంలో వైఎస్ఆర్‌సిపిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి ఈపదవిని ఇచ్చినందుకు ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డికి, నియోజకవర్గ కార్యదర్శి శాంతకుమారికి రుణపడి ఉంటానన్నారు.

## మహానీయుడు మహాత్ముడు



**ఇందుకూరుపేట అక్టోబర్ 30 ప్రభాతవార్త** ఇందుకూరుపేట మండలంలోని పల్లిపాడు పినికానీ గాంధీ ఆశ్రమంలోఆదివారం సర్వమతప్రార్థనలు జరిగాయి. ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రరెడ్డికమీటి సభ్యులు గంపల మంజులా మహానీయుడు జాతిపిత మహాత్మాగాంధీ అనిఆయన ఆదర్శాలను యువత ఆచరణలో పెట్టాలని కోరారు. ఆయన బోధించిన అహింసాసోత్రాలు మానవాళికి ఎంతో ప్రయోజనం కలిగించాయని పేర్కున్నారు.ఈకార్యక్రమంలో కోర్ కమీటి సభ్యులు గణేశం సుమంత్‌రెడ్డి, సర్పంచ్ రెడ్డిపోగు సుధాకర్, ఆయుర్వేదిక డాక్టర్ సువర్ణకుమారి,ఉపాధ్యాయులు పిడి శేషయ్య, ఎన్ శివ, ఆర్ మల్లికార్జున, ఆశ్రమ మేనేజర్ సాయి మనోజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిటిజన్స్‌కు పరుగు పందెం, వాకింగ్ పోటీలు



**కోవూరు,అక్టోబర్30 ప్రభాతవార్త :** కోవూరులోని పడుగుపాడు రైల్వేస్టేషన్ ప్రాంతంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కోవూరు మండల శాఖ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజన్స్‌కు పరుగు పందెం, వాకింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు, జయరామయ్యలు మాట్లాడుతూ ఇటువంటి పోటీలను తరచుగా నిర్వహించడం వలన సీనియర్ సిటిజన్స్‌లో ఉత్సాహం వెల్లివిరుస్తుందన్నారు. ఇటువంటి పోటీలను క్రమం తప్పకుండా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గెలుపొందిన విజేతలకు త్వరలో జరిగే సర్వసభ సమావేశంలో బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఏ. వెంకయ్య, ఆర్గనైజింగ్ కార్యదర్శి పరబ్రహ్మం, సభ్యులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూరుభాషా విధ్యార్థులకు ప్రోత్సహక బహుమతులు




**నెల్లూరు టౌన్,అక్టోబరు 30 ప్రభాతవార్త** 2021.2022 వ విద్యాసంవత్సరంలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులకు ప్రోత్సహక బహుమతులు అందజేయడంజరుగుతుందని నూర్ భాషా సంఘం జిల్లా ఆధ్యక్షుడు షేక్ సలీమ్ ప్రకటించారు. ఆదివారం నెల్లూరు నగరం, శాంతినగర్‌లోని నూర్ భాషా సంఘం ఆఫీస్ నందు జిల్లా కార్యవర్గం సమావేశం సలీం ఆధ్వర్యంలో జరిగింది. 2022వ సంవత్సరంలో జరిగిన పదవ తరగతి, ఇంటర్‌మీడియట్ , నిట్‌లలో ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ, విద్యార్థులకు జిల్లానూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో ప్రతిభ పురస్కారక బహుమతులు ఆందజేయబడుతుందని అన్నారు. పదవ తరగతిలో 500 మార్కులు సాధించిన విద్యార్థులకు, ఇంటర్‌లో 900 మార్కులు సాధించిన విద్యార్థులకు అలాగే నిట్‌లో సీట్ సాధించిన వారికి బహుమతులు అందిస్తామన్నారు. నూరు భాషా సంఘం సీనియర్ నాయకులకు, నూరు భాషా కులఅభివృద్దికి పాటుపడుతున్న నాయకులకు సన్మానం నిర్వహిస్తామన్నారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని నూరు భాషా విద్యార్థులు, వారి మార్కుల లిస్ట్, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రము ఆయా మండలాల నూరు భాషా సంఘం ఆధ్యక్ష,కార్యదర్శులకు, అలాగే నెల్లూరులో నగర ఆధ్యక్షులకు లేదా నెల్లూరులోని నూరు భాషా సంఘం కార్యలయంలోకాని నవంబరు 15 లోగా అందజేయాలని కోరారు.రాష్ట ఉపాధ్యక్షులు షేక్ ఖాదర్ భాషా, బాబర్‌జాన్,హుస్సైన్ సాహెబ్, యూత్ ఆధ్యక్షులు మస్తాన్(ఆగ్ని), మహిళా ఆధ్యక్షురాలు షకీరా, మీరా సాహెబ్, మస్తాన్ వలి,లతీఫ్, ఖాధర్ వలి, షరిఫ్,జహీర్‌లు పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9866638374 లో సంప్రదించాలని కోరారు.

## డాక్టర్ రామస్వామిని ఘనంగా సత్కరించిన బృందావనం వాసులు

**కావలి, అక్టోబరు 30 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని డాక్టర్ రామస్వామి సూపర్ స్పెషాలిటీ వైద్యశాల చైర్మన్, ప్రముఖ ఆర్థో సర్జన్ డాక్టర్ మంచికంటి రామస్వామిని ఆదివారం కావలి బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు, కొండబిట్రగుంట పాలక మండలి చైర్మన్ శ్రీరాం మాల్యాద్రి సారధ్యంలో బృందావనం కాలనీ వాసులు, వ్యాపారస్తులు ఘనంగా సత్కరించారు. డాక్టర్ రామస్వామి వైద్యశాలకు తరలివెళ్లి ఆయనకు ప్రసాదాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్బంగా శ్రీరాంమాల్యాద్రి మాట్లాడారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో కొవిడ్ బాధితులకు సేవలు అందించినందుకు డాక్టర్ రామస్వామిని గవర్నర్ బంగారు పతకంతో సత్కరించడం కావలికి గర్వకారణమన్నారు. ఈ జిల్లా నుంచి ఏకైక వ్యక్తిగా ఆయనను ఎంపిక చేసి సత్కరించడం ఎంతో ఆనందంగా వుందన్నారు. కొవిడ్-19 విపత్కర సమయంలో కావలిలోని ఆయన వైద్యశాలను కరోనా బాధితులకు అప్పజెప్పి వైద్య సేవలందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడిన ఘనత డాక్టర్ రామస్వామికి దక్కిందన్నారు. ఆయన మరెన్నో అవార్డులు అందుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ హోమియో వైద్యులు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వింతా కృష్ణారెడ్డి, వివిధ రంగాల్లోని ప్రముఖ వ్యాపారస్తులైన బృందావనం కాలనీ వాసులు గాదంశెట్టి వెంకటేశ్వర్లు(జివి), రాజా రమణయ్య, అమరా నాగేశ్వరరావు, బొగ్గవరపు వెంకట సత్యనారాయణ(సత్య), తుమ్మల కోటారెడ్డి, ఐ.వి.సుబ్బారావు, చక్కా సురేష్, శ్రీరాం విష్ణు,గాదంశెట్టి స్వామి, బొగ్గవరపు బాల, గాదంశెట్టి రాజేంద్ర, తటవర్తి మారుతి, అమృతలూరు నరేంద్ర,బచ్చువిశ్వతేజ పాల్గొన్నారు.



## ప్రతి మండంలో రక్తదాన శిబిరాలు 2న

**మర్రిపాడు, అక్టోబర్30,ప్రభాతవార్త:** దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి జయంతిని పురస్కరించుకొని నవంబరు 2న ప్రతి మండల కేంద్రంలో రక్తదాన శిబిరాలు, సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వైసిపి నాయకులు తెలిపారు. సాయంత్రం 4గంటలకు మండల కేంద్రమైన సంగం వద్ద నిర్మించిన మేకపాటి గౌతంరెడ్డి సంగం బ్యారేజ్ వద్ద గౌతంరెడ్డి విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రతి ఒక్కరూ హాజరు కావాలని వారు కోరారు.

## ఈనెల 31న ఇందిరమ్మ వర్ధంతి సభ

**ఇందుకూరుపేట అక్టోబర్ 30 ప్రభాతవార్త** ఇందుకూరుపేట కాంగ్రెస్ కార్యాలయంలో 31 సోమ వారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి సభ అనంతరం అన్నదాన కార్యక్రమంనిర్వహిసు_న్నట్లు కాంగ్రెస్ నాయకులు ఈదూరు పిచ్చయ్య తెలియజేశారు.కాంగ్రెస్‌నాయకులు,అభిమానులు పాల్గొని వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు.